sahanamvande.com
epaper.sahanamvande.com

# సహనం వందే

హైదరాబాద్ | 14-06-2025 శనివారం | సంపుటి-1 సంచిక : 86
EDITOR: ROHINI




## కొమ్మినేనికి సుప్రీంకోర్టు బెయిల్



**సాహానం వందే, ఢిల్లీ**

జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో జర్నలిస్ట్ కొమ్మినేనికి సంబంధం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కొమ్మినేని విడుదలకు ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానం... విడుదల నిబంధనలను ట్రయల్ కోర్టు చూసుకుంటుందని పేర్కొంది. అమరావతి వేశ్యల రాజధాని అంటూ మరో జర్నలిస్ట్ కృష్ణంరాజు 'సాక్షి' డిబేట్లో చేసిన వ్యాఖ్యలపై ఆ మీడియా సంస్థలో దుమారం చెలరేగింది. ఈ అంశంలో బాధ్యులైనవారిపై త్వరలో వేటు పడే అవకాశం ఉన్నట్లు ఉన్నత స్థాయి వర్గాలు చెప్పాయి.

## కొత్తగా 571 పాఠశాలలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**సాహానం వందే, హైదరాబాద్**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ

- ఖమ్మం విద్యాశాఖ ఆదేశాలు



**సహనం వందే, ఖమ్మం**

ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు సర్క్యులర్ జారీ చేశారు. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ రాయితీ వర్తిస్తుంది. అధికారులు తమ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలను కోరారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట

**సహనం వందే, హైదరాబాద్**

అగ్రిగోల్డ్ స్కాం బాధితులకు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఊరట కల్పిస్తోంది. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో సుమారు 19 లక్షల మంది డిపాజిటర్లు మోసపోయినట్లు ఈడీ గుర్తించింది. ఈ మోసానికి సంబంధించి ఇప్పటికే 33 మందిపై చార్జిషీట్ దాఖలు చేసింది. తాజాగా, అటాచ్ చేసిన ఆస్తుల ద్వారా బాధితులకు వారి డిపాజిట్లను తిరిగి చెల్లింపు ప్రక్రియను ఈడీ ప్రారంభించింది.

## తెలంగాణ ఉద్యోగులకు డీఏ పెంపు

**సహనం వందే, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వం ఉద్యోగుల కరువు భత్యం (డీఏ) పెంపుపై జీవోను విడుదల చేసింది. 2023 జనవరి 1 నాటి డీఏను 3.64 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా 2023 జూలై 1 డీఏను మరో ఆరు నెలల్లో విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# జ్యోతిష్యమా? చావు ముహూర్తమా?




## విమాన ప్రమాదం... శర్మిష్ఠ జోస్యంపై ఆగ్రహం


### పాపులారిటీకి వాడుకుంటున్న నీచత్వం

### పైశాచిక ఆనందం పొందుతున్న జ్యోతిష్కులు

### జ్యోతిష్యం చెప్తున్నారా? చేతబడి చేస్తున్నారా?




**అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశాన్ని శోకసంద్రంలో ముంచుతుంటే... జ్యోతిష్యురాలు శర్మిష్ఠ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఈ సంఘటన జరుగుతుందని తాను ముందే జోస్యం చెప్పానని ఆమె అంటున్నారు. ఆమె జ్యోతిష్యం చెప్పారా? లేదా ఈ సంఘటన జరగాలని చేతబడి చేశారా? లేదా చావులకు ముహూర్తం పెట్టారా? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె జ్యోతిష్యం చెప్పినట్లుగా లేదు... తాను అంచనా వేసినట్లే ఈ ఘటన జరగడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తుంది. జ్యోతిష్యం అంటే రాబోయే అనర్థాలను గుర్తించి వాటికి పరిష్కారాలను వెతకడంగా ఉండాలి. విమాన ప్రమాదం ముందే జరుగుతుందని శర్మిష్ఠ చెబితే... ఆ విమానాన్ని ఆపేవారు కదా. దానిలోని లోపాలను గుర్తించేవారు కదా. మరి ఆమె ఎందుకు చేయలేకపోయింది? ఈ ప్రమాదం జరగడం తనకు కలిసి వస్తుందని ఆమె అనుకొని ఉన్నారా? ఆమె చేష్టలపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. 241 మంది అమాయక ప్రాణాలు గాలిలో కలిసిపోతే జ్యోతిష్కురాలు తన జోస్యం నిజమైందని చెప్పుకోవడం పైశాచికత్వానికి పరాకాష్ట.** - సహనం వందే, హైదరాబాద్



### సోషల్ మీడియాలో చీవాట్లు...

జ్యోతిష్కురాలు శర్మిష్ఠ... జూన్ 5న చేసిన ఒక ట్వీట్‌లో 2025లో విమాన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఏవియేషన్ రంగంలో అస్థిరత ఉంటుందని పేర్కొంది. 'జూపిటర్ మృగశిర, ఆర్ద్ర నక్షత్రాలలోకి ప్రవేశించడం వల్ల విమాన రంగంలో పురోగతి ఉంటుంది. కానీ భద్రత, రక్షణలో లోపాలు ఉంటాయం'టూ అస్పష్టమైన జోస్యం చెప్పింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా బోయింగ్ ప్రమాదంలో 241 మంది మరణించిన తర్వాత చెలరేగిపోయింది. 'ఈ ప్రమాదంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. జూపిటర్ ఇంకా ఆర్ద్రలోకి ప్రవేశించలేదు. భారత దేశం మార్స్ మహాదశ ఇంకా ప్రారంభం కాలేదు. అయినప్పటికీ ఇంత జరిగిందం'టూ ఈ దుర్ఘటనను తన అస్పష్టమైన జోస్యానికి ముడిపెడుతూ ఒక పైశాచిక ఆనందాన్ని ప్రదర్శించింది. బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరవుతుంటే, అటువంటి దుర్ఘటనను తన జ్యోతిష్య నైపుణ్యాన్ని రుజువు చేసుకోవడానికి ఉపయోగించుకోవడం అమానుషమని నెటిజెన్లు విమర్శిస్తున్నారు. కొందరు ఆమె జోస్యాన్ని పొగిడినప్పటికీ, ఎక్కువమంది ఆమె వ్యాఖ్యలను ఖండించారు. జ్యోతిష్యం గ్రహాల, నక్షత్రాల కదలికల ఆధారంగా భవిష్యత్తును ఊహించే ఒక సంప్రదాయ పద్ధతి.

### జ్యోతిష్యం మైండ్ గేమ్...

- **షాన్ కార్ల్ సన్ థియరీ:** శాస్త్రీయ పరిశోధనలు జ్యోతిష్యాలకు ఆధారాలను కనుక్కోలేదు. గ్రహాల కదలికలు వ్యక్తుల జీవితంపై ప్రభావం చూపుతాయనే దానిపై ఎలాంటి శాస్త్రీయ ఆధారంలేదు. షాన్ కార్ల్‌సన్ థియరీ.. జోస్యాలు యాదృచ్ఛిక అంచనాలు మాత్రమేనని చెబుతుంది.
- **బర్నమ్ ఎఫెక్ట్ థియరీ:** జోస్యాలు తరచూ అస్పష్టంగా, సాధారణంగా ఉంటాయి. ఇవి ఎవరికైనా వర్తించేలా అనిపిస్తాయి. ఇదే 'బర్నమ్ ఎఫెక్ట్' థియరీ అంటారు. ప్రజలు ఈ సాధారణ అంచనాలను తమకు ప్రత్యేకంగా వర్తించినట్లు భావిస్తారు. శర్మిష్ఠ జోస్యం కూడా దీనికి మినహాయింపు కాదు. విమాన రంగంలో భద్రత, రక్షణలో లోపాలు అనే అస్పష్టమైన జోస్యం తాజా విమాన ప్రమాదానికి కారణంగా చెప్తుంది.
- **ఖగోళ శాస్త్రంతో వైరుధ్యం:** జ్యోతిష్యం ఆధారంగా ఉన్న గ్రహ స్థానాలు ఆధునిక ఖగోళ శాస్త్రంతో సరిపడవు. భూమి ప్రిసెషన్ కారణంగా రాశుల స్థానాలు మారినా, జ్యోతిష్యం పాత గణనలనే ఉపయోగిస్తుంది.
- **జ్యోతిష్కుల మధ్య అస్థిరత:** ఒకే జన్మ చార్ట్‌ను వివిధ జ్యోతిష్కులు విశ్లేషించినప్పుడు వారి జోస్యాలు భిన్నంగా ఉంటాయి. ఇది జ్యోతిష్యం ప్రామాణికత లేని ఒక ఊహాజనితమైన వ్యవస్థ అని స్పష్టం చేస్తుంది.
- **మానసిక ఆసరాగా జ్యోతిష్యం:** శాస్త్రీయ ఆధారాలు లేనప్పటికీ జ్యోతిష్యం అనేక కారణాల వల్ల ప్రజాదరణ పొందింది. భవిష్యత్తుగురించి జ్యోతిష్యం మానసిక భరోసాను అందిస్తుంది. సాంస్కృతిక వారసత్వంగా కూడా ఇది చాలా దేశాలలో కొనసాగుతోంది. శర్మిష్ఠ వంటి వ్యక్తులు ఈ నమ్మకాన్ని, మానసిక బలహీనతను ఆసరాగా చేసుకుని,విషాదాలనూ తమజోస్యం నిజమైందని నిరూపించుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు.

### లక్కీ నెంబరే మాజీ సీఎం డెత్ డేట్...



ఎయిరిండియా విమానం ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన 12-06-2025న విమాన ప్రమాదంలో మరణించిన తేదీ. అంటే 12/06. విచిత్రం ఏంటంటే ఆయన లక్కీ నంబర్ కూడా 1206నే. ఈ నెంబర్‌ను తన వద్ద ఉన్న అన్ని వాహనాలకూ పెట్టుకున్నారు. రూపానీ కారు నంబర్ 1206. తాను మొదటి నుంచి వాడిన స్కూటర్లు కూడా ఇదే నంబరుతో ఉన్నాయట. ఈ ప్రమాదం కూడా జూన్ 12న జరిగింది. ఆయన లక్కీ నంబరే ఆయన అంతిమ ప్రయాణ తేదీగా మారింది.

# నకిలీ వైద్యులపై కొరడా

**15 కేసులు నమోదు చేసిన మెడికల్ కౌన్సిల్**
**నకిలీ వైద్యులపై ఫిర్యాదుకు వాట్సాప్ నెంబర్ 91543 82727**

**సహనం వందే, హైదరాబాద్**

తెలంగాణలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టిఎంసి) ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లో సరైన వైద్య విద్యా అర్హతలు లేకుండా డాక్టర్లుగా చలామణి అవుతున్న 15 మంది నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసింది.

### నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

గత నెలలో జరిగిన ఈ తనిఖీల అనంతరం ఈ కేసులు నమోదు చేసినట్లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలియజేసింది. ఈ తనిఖీలను డాక్టర్ ఆనంద్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రాజీవ్ నాయక్, డాక్టర్ అరుంధతి, డాక్టర్ సన్నీ డేవిస్, డాక్టర్ శిరీష్, డాక్టర్ జి. శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు. వైద్యసేవలు పొందేముందు సంబంధిత డాక్టర్‌కు నిబంధనల ప్రకారం అర్హతలు, రిజిస్ట్రేషన్ నెంబరు ఉన్నదో లేదో నిర్ధారించుకోవాలని మెడికల్ కౌన్సిల్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. నకిలీ వైద్యులను గుర్తించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు లేదా 91543 82727 వాట్సాప్ ద్వారా మెడికల్ కౌన్సిల్‌కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

### నమోదైన కేసుల వివరాలు ఇవే:

**కొండాపూర్ పోలీస్ స్టేషన్-సంగారెడ్డి జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 102/2025 - మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతున్న కె.



బన్సీలాల్.

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 103/2025 - మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద జై దుర్గాభవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతున్న ఎ. అనిల్ కుమార్.

**సదాశివపేట పోలీస్ స్టేషన్-సంగారెడ్డి జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 300/2025 - శ్రీ సాయి రామ్ ఆసుపత్రిలో అలోపతి వైద్యునిగా నకిలీగా పనిచేస్తున్న హితేంద్ర పి. ఇరేన్ (బి.హెచ్.ఎం.ఎస్.)

**మునిపల్లి పోలీస్ స్టేషన్-సంగారెడ్డి జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 112/2025 - బుదేరా ఎక్స్ రోడ్డు వద్ద క్లినిక్ (పేరు లేదు) నడుపుతున్న రవీంద్ర సిద్దప్ప షైడ్.

**మర్పల్లి పోలీస్ స్టేషన్-వికారాబాద్ జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 63/2025 - పట్లూర్ గ్రామం, మర్పల్లి వద్ద నామలేని క్లినిక్ నడుపుతున్న ఎన్. కుమార్.

**సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 221/2025 - సుశ్రుత క్లినిక్, శివాజీ నగర్ వద్ద బి.ఎ.ఎం.ఎస్. విద్యార్హత ఉన్న ఆర్. ప్రభాకర్.
- ఎఫ్.ఐ.ఆర్. నెం: 222/2025- మక్దూమ్‌నగర్ శాంతినగర్ వద్ద అల్షిఫా క్లినిక్ నడుపుతున్న బి.యు.ఎం.ఎస్. వైద్యురాలు అయేషా బేగం.

**సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 342/2025 - బైపాస్ రోడ్ వద్ద లైఫ్ పాలీక్లినిక్ నడుపుతున్న లోకేష్ (బి.ఎ.ఎం.ఎస్.)

**హత్నూర పోలీస్ స్టేషన్-సంగారెడ్డి జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 107/2025 - శ్రీ రామ్ హాస్పిటల్ నడుపుతూ ఆలోపతి వైద్యం చేస్తున్న ఫార్మ్.డి. విద్యార్హత కలిగిన ఎస్. శ్రావ్య.

**నర్సాపూర్ పోలీస్ స్టేషన్-మెదక్ జిల్లా:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం: 194/2025 - కె.ఎ.కె. హాస్పిటల్, నర్సాపూర్‌లో ఆలోపతి వైద్యునిగా పనిచేస్తున్న బి.హెచ్.ఎం.ఎస్. విద్యార్హత కలిగిన కె. సాయి కిరణ్.

**పటాంచెరు పోలీస్ స్టేషన్:**

- ఎఫ్.ఐ.ఆర్. నెం:485/2025- శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ వద్ద నడుపుతున్న బి. భాస్కర్.
- ఎఫ్.ఐ.ఆర్. నెం: 486/2025 - శ్రీ శివ సాయి క్లినిక్ నడుపుతున్న జీవన్ రెడ్డి.
- ఎఫ్.ఐ.ఆర్. నెం: 490/2025 - నాగమాత క్లినిక్ నడుపుతున్న పల్టూ బాల.
- ఎఫ్.ఐ.ఆర్. నెం: 489/2025 - కాకతీయ హాస్పిటల్‌లో ఆలోపతి వైద్యునిగా పనిచేస్తున్న పాల్ మహేంద్ర.
- ఎఫ్.ఐ.ఆర్. నెం: 488/2025 - శ్రీ లక్ష్మి పాలీక్లినిక్ నడుపుతున్న జి. వెంకటస్వామి (బి.ఎ.ఎం.ఎస్.).



# గుడ్డు గోల్‌మాల్

- మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖలో డ్రామా
- పాత కాంట్రాక్టర్లకే అధికారుల రెడ్ కార్పెట్

**సహనం వందే, హైదరాబాద్**

మహిళా శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న గుడ్డు గోల్‌మాల్ షాక్‌కు గురిచేస్తోంది. పాత కాంట్రాక్టర్లకే గుడ్ల సరఫరా కట్టబెడుతూ, కొత్త టెండర్ల ఎంపికలో జాప్యం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,700 అంగన్‌వాడీ కేంద్రాలకు 36 కోట్లకు పైగా కోడిగుడ్ల సరఫరా కోసం ఏటా టెండర్లు జారీ చేయాలి. కానీ ఈ ఏడాది మార్చిలో జారీ చేసిన టెండర్లు పాత కాంట్రాక్టర్ల కోసమే అన్నట్లుగా నిబంధనలు వచ్చాయి. దీనిపై పౌల్ట్రీ రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినా, టెండర్ గడువును మూడుసార్లు పొడిగించినా నిబంధనల్లో మార్పులు లేవు. ఈ కుట్రపూరిత జాప్యం వెనుక అధికారుల అలసత్వం, అవినీతి, పాత కాంట్రాక్టర్లతో కుమ్మక్కు అని స్పష్టమవుతోంది. టెండర్లు తెరవాల్సిన జూన్ 17తేదీపైనా సందిగ్ధత నెలకొంది. ఇది ప్రజాధనాన్ని దోచుకోవడానికి పన్నినకుట్ర అన్న విమర్శలు వస్తున్నాయి.

### పాత కాంట్రాక్టర్లకే పెద్ద పీట...

కాంట్రాక్టు గడువు ముగిసి రెండు నెలలు దాటినా పాత కాంట్రాక్టర్లనే జూన్ నెలాఖరు వరకు కొనసాగించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేయ డం అరాచకానికి పరాకాష్ఠ. అలాగే బహిరంగ మార్కెట్ ధరలకు సమానంగా కోడిగుడ్డు ధరను రూ.6కు పెంచుతూ తీసు కున్న నిర్ణయం పాత కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే తప్ప, రైతులకు మేలు చేయడా నికి కాదు. కొత్త రైతులకు అవకాశం ఇవ్వ కుండా, దొడ్డిదారిన పాతవారికే కాంట్రాక్టులు కట్టబెడుతూ, ఈశాఖ అధికార దుర్వినియో గానికి పాల్పడుతోందని పౌల్ట్రీ రైతులు ఆగ్ర హం వ్యక్తంచేస్తున్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద చిన్నారులు, గర్భిణులకు పోషకాహారం అందించాల్సిన శాఖ,అవినీతికి వేదికగా మారడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్య మంత్రి సూచనలతో టెండర్ గడువు పొడిగించినా, నిబంధనల్లో మార్పులు లేకపోవడం దేనికి సంకేతమని అంటున్నారు.

### చేతులు దులుపుకునే ఆలోచనలో ఉన్నారా?

జూన్ 17న టెండర్లు తెరిచి కొత్త కాంట్రా క్టర్లను ఎంపిక చేస్తారా లేక మరోసారి గడు వు పొడిగించి చేతులు దులుపుకుంటారా అనే సందేహాలు ఉన్నాయి. పాత కాంట్రా క్టర్లకే అనుకూలంగా నిబంధనలు ఉండ టం, గడువు పొడిగింపులతో జాప్యం చేయ డం వెనుక అధికారులు, కొందరు రాజకీ య నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో పారదర్శకత లోపించడం, రైతుల ఆందోళనలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తోంది. టెండర్ నిబంధనలను సవరించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని పౌల్ట్రీ రైతులు డిమాండ్ చేస్తున్నారు.